KANCHARLA

# మనసులో మాట

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శుక్రవారం 23 మే 2026

పేజీలు : 16





# పల్లకి మాది... పగ్గం మీది

## బీసీలే బతుకుదారు

- స్థానిక పీఠానికే పరిమితమైన సామాన్యుడు
- స్థానిక పీఠంలో 50 శాతం ఇచ్చామంటూ పార్టీల ముక్తాయింపు
- 2024 ఎన్నికల్లో బీసిలకు 30 శాతం లేని ప్రాతినిధ్యం
- విప్లవాత్మక మార్పులు వస్తున్న నేపధ్యంలో నిశితంగా గమనం

**మనసులో మాట,బ్యూరో ఛీఫ్, అమరావతి:** రాజకీయం..వినటానికి,కనటానికి చాలా సాఫ్టుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కన్పిస్తుంది. ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. స్వాతంత్రం సిద్దించిన దగ్గర నుంచి నేటి వరకు బీసీలు పార్టీలకు పల్లకిమోసే బోయిలుగా ఉన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా రాజకీయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో సామాన్యుడి వస్తున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా పార్టీలు తమ స్టాండును మార్చుకుంటున్నాయి. దీంతో బీసిలకు స్థానిక పీఠంపై 50 రిజర్వేషన్‌ను ఇచ్చి పదవులను కట్టబెడుతున్నారు. అదే విధంగా చట్ట సభలకు సైతం బీసీలను పంపించాలన్న డిమాండ్ అధికంగా వినిపిస్తోంది. 2021 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతంకు మించి ప్రధాన పార్టీలు అవకాశం కల్పించిన నేపధ్యంలో బీసిలకు కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. అయితే చట్ట సభలకు వీరికి అవకాశం మృగ్యమైన క్రమంలో 2024 ఎన్నికల్లో బీసీలకు

# ఘోర రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం







గురజాల, మే 22:(మనసులో మాట ): శుక్రవారం గురజాల పట్టణం లోని శ్రీరాపురం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ముందు వున్న వాహనం ని తప్పించబోయి ముగ్గురు యువకులు వున్న ద్విచక్ర వాహనం ఎదురు గా వున్న డివైడర్ ను డీకొట్టారు. అక్కడే వున్న స్థానికులు వారిని ప్రధమ చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లారు. వారిలో దేరంగుల బంగారు (20) సంఘటన స్థలం లో చనిపోయారు. మిగిలిన ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రి కి రిఫర్ చేయగా వారి లో దేరంగుల భాస్కర్(23) మార్గం మధ్యలో చనిపోయారు, ఉప్పుతోళ్ల వెంకయ్య పరిస్థితి విషమం గా వుంది.పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.



నరసరావుపేటలో చారిత్రాత్మక వల్లపు చెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చదలవాడ

- రూ.1.30 కోట్లతో మోడల్ ట్యాంక్‌గా చారిత్రాత్మక చెరువు అభివృద్ధి
- ప్రధానమంత్రి కృషి యోజన 2.0 నిధులతో పనుల ప్రారంభం
- హైదరాబాద్ హుస్సేన్ సాగర్ తరహాలో తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే అరవిందబాబు

2 లో



వినూత్నంగా ఏకతాటిపైకి

## సంక్షేమ పథకాలు

2 లో

ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన

## కొండవీటి కోట

2 లో

